**నిత్యసత్యం**

అసూయతో బతికేవారికి
సరైన నిద్ర ఉండదు.
అహంకారంతో బతికేవారికి
సరైన మిత్రులుండరు.
అనుమానంతో బతికేవారికి
సరైన జీవితమే ఉండదు.



netisudiksha.online

# నేటి సుదీక్ష

సమాజానికి సరైన దృక్పథం

SUDIKSHA TELUGU DAILY తెలుగు దినపత్రిక



**విలేకరులు కావలెను**

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న నేటి సుదీక్ష దినపత్రికలో,బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 7288033333



హనుమకొండ సంపుటి 01 సంచిక 75 శుక్రవారం ,ఆగస్టు 07, 2026 , పేజీలు - 4 వెల : 2.00 PRGI NO : TGTEL/26/A3170


### జీసీసీలకు తెలంగాణే

# బెస్ట్ డెస్టినేషన్



హైదరాబాద్, ఆగస్టు 6 : తెలంగాణకు 150 కొత్త జీసీసీలు 20 నెలల్లో రానున్నాయని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు (వ్యాఖ్యానించారు. జీసీసీలతో 1.5 లక్షల ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు ప్రకటించారు. (గురువారం) జేఎల్ఎల్ గ్లోబల్ కెపబిలిటీ సెంటర్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. హైదరాబాద్‌ను జీసీసీ హబ్‌గా జేఎల్ఎల్ ఎంచుకుందని వెల్లడించారు. జీసీసీలకు తెలంగాణే బెస్ట్ డెస్టినేషన్ అని వివరించారు. ఏఐ, డీప్‌టెక్ రంగాల్లో తెలంగాణ దూసుకుపోతోందని ఉద్ఘాటించారు. జాతీయ జీసీసీ లీజింగ్‌లో హైదరాబాద్ వాటా 16 శాతం ఉందని చెప్పుకొచ్చారు.జీసీసీల విస్తరణలో వేగం పెరిగింది..హైదరాబాద్ కార్యాలయ లీజింగ్‌లో జీసీసీల వాటా 42శాతమని మంత్రి తెలిపారు. హెల్త్‌కేర్, బయోటెక్, సెమీకండక్టర్లకు హైదరాబాద్ తొలి ఎంపిక అని వివరించారు. జేఎల్ఎల్ జీసీసీతో రెండేళ్లలో 1,600 ఉద్యోగాలు వస్తాయని చెప్పుకొచ్చారు. ప్రపంచ స్థాయి పెట్టుబడులకు తెలంగాణ ఆకర్షణ కేంద్రమని వెల్లడించారు. ఏఐ సిటీ, ఫ్యూచర్ సిటీతో పెట్టుబడులకు కొత్త ఊపు వస్తోందని తెలిపారు. నైపుణ్యా భివృద్ధితో యువతకు మరిన్ని ఉద్యోగావకాశాలు వస్తాయని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో జీసీసీల విస్తరణలో వేగం పెరిగిందని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.

### ఆగస్టు 15 నుంచి తెలంగాణలో

# కొత్త రేషన్ కార్డుల పంపిణీ

## - ఆగస్టు 15 నుంచి పంపిణీ చేస్తామన్న మంత్రి ఉత్తమ్

హైదరాబాద్ :రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఆహార భద్రతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం మరో ప్రతిష్ఠాత్మక సంక్షేమ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. త్వరలో కొత్త తెల్ల రేషన్ కార్డులను మంజూరు చేయనుంది. ఈ మేరకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ ?కుమార్ ?రెడ్డి కీలక ప్రకటన చేశారు.కార్డులు ఎప్పుడు ఇస్తారు? : ఆగస్టు 15 నుంచి కొత్త తెల్లరేషన్ కార్డులు పంపిణీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ ?రెడ్డి తెలిపారు. అర్హులైన పేదలకు 1.05 కోట్ల కొత్త రేషన్ కార్డులు అందిస్తామన్నారు. ఆగస్టు 15న సంగారెడ్డిలో సీఎం చేతుల మీదుగా రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవ అధికారిక కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకుని ఆగస్టు 15న మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రేషన్ కార్డుల పంపిణీ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి ఉత్తమ్ ?వివరించారు.1.05 కోట్ల కార్డుల పంపిణీ : రాష్ట్రవ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో 1.05 కోట్ల కార్డులను పంపిణీ చేస్తామని మంత్రి చెప్పారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందిస్తామని ఉత్తమ్ వెల్లడించారు. కొత్తగా అర్హత పొందిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు





చేరేలా ఈ కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేస్తున్నామని చెప్పారు. సంగారెడ్డిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాష్ట్ర స్థాయిలో పంపిణీ కార్యక్రమం ప్రారంభం అవుతుందని, అనంతరం రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గాల్లో ఏకకాలంలో పంపిణీ చేస్తామన్నారు.ప్రతి నియోజకవర్గంలో రెవెన్యూ డివిజనల్ అధికారి సమన్వయంతో జిల్లా యంత్రాంగం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. లబ్ధిదారుల జాబితాల ఖరారు నుంచి కార్డుల ముద్రణ, రవాణా, పంపిణీ కేంద్రాల్లో ఏర్పాట్లు, ప్రజా సౌకర్యాలు, మీడియా ప్రచారం, ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ వరకు అన్ని ఏర్పాట్లను సమగ్రంగా పూర్తి చే తెలిపారు.మరో కీలక మైలురాయిగా నిలుస్తుంది : పేద కుటుంబాల ఆహార భద్రతను మరింత బలోపేతం చేస్తూ, ప్రజా పంపిణీ వ్యవస్థ ప్రయోజనాలను అర్హత పొందిన ప్రతి కుటుంబానికి చేరవేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వం సంక్షేమ పాలనలో ఇది మరో కీలక మైలురాయిగా నిలుస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

### జొన్న రైతులకు

# రూ.994 కోట్ల జమ



హైదరాబాద్, ఆగస్టు 6 : జొన్న రైతులకు రూ.994 కోట్లు జమ చేశామని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. 1.01 లక్షల మంది రైతుల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేసినట్లు స్పష్టం చేశారు. దేశానికే ఆదర్శంగా తెలంగాణ జొన్న కొనుగోలు విధానాన్ని తీసుకువచ్చామని ప్రస్తావించారు. ఎంఎస్పీతో రికార్డు స్థాయిలో జొన్నలు కొనుగోలు చేస్తున్నామని వెల్లడించారు. రైతు పండించిన ప్రతి గింజకు గిట్టుబాటు ధర అందజేస్తున్నామని తెలిపారు.ఆధార్‌తో ఎరువుల కొనుగోలు.అమలును మరో పది జిల్లాలకు విస్తరిస్తున్నామని మంత్రి తుమ్మల వ్యాఖ్యానించారు. ఎరువుల విక్రయాల్లో డిజిటల్ ద్వారా పర్యవేక్షిస్తున్నామని అన్నారు. ఆధార్‌తో ఎరువులను కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. రియల్‌టైమ్ స్టాక్ సమాచారం తమకు ఉందని వెల్లడించారు. బ్లాక్ మార్కెటింగ్‌కు ఖీఖీ వ్యవస్థ చెక్ పెడుతుందని తెలిపారు. ఆయిల్ పామ్ విస్తరణపై అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. అన్నదాతలకు వెంటనే ఆయిల్ పామ్ మొక్కలు అందజేయాలని సూచించారు.యువ ఆవిష్కర్తలకు ప్రోత్సాహం..డ్రిప్‌ను ఏర్పాటు చేయడం ఆలస్యం కాకూడదని మంత్రి తుమ్మల ఆదేశించారు. దీనిపై గ్రామాల్లో రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని దిశానిర్దేశం చేశారు. యువ ఆవిష్కర్తలకు ప్రభుత్వం పూర్తి ప్రోత్సాహం అందజేస్తోందని పేర్కొన్నారు. హ్యాండ్లూమ్ హ్యాకథాన్-2026 విజేతను మంత్రి సన్మానించారు. జాతీయ ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థి వగ్గ శ్రీరామ్‌కు అభినందనలు తెలిపారు. నేతన్నల కోసం వినూత్న 'ఎర్గోనామిక్ బ్యాక్ సపోర్ట్' ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆవిష్కరించారు.

### అణగారిన వర్గాల కోసం చివరి

# వరకూ పోరాటం చేస్తా



హైదరాబాద్, ఆగస్టు 6: సామాజిక న్యాయ తెలంగాణను తీర్చాదిద్దాడానికి ముందున్నామని టీఆర్ఎస్(తెలంగాణ రక్షణ సేన) అధ్యక్షురాలు కవిత తెలిపారు. ఈరోజు(గురువారం) సరూర్‌నగర్‌లో నిర్వహించిన సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభలో మాట్లాడుతూ.. ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పటి వరకు సామాజిక న్యాయం కోసం పాటుపడలేదని విమర్శించారు. ఈ సభ తెలంగాణలో కొత్త చరిత్రకు నాంది పలుకుతుందని, అనేక మంది జీవితాల్లో మార్పు తీసుకురానుందని వెల్లడించారు.సామాజిక న్యాయం అనగానే అందరూ భయపడుతున్నారని.. అయితే ఇది ధర్మపోరాటమని కవిత అన్నారు. రాష్ట్రంలో బీసీలు దారుణమైన పరిస్థితుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంచిందని ఆరోపించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరస్పరం ప్రేమ లేఖలు రాసుకుంటారని.. బీసీ బిల్లుకు ఆమోదం తీసుకురావడంలో ఈ దోస్తీ ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. వచ్చే బడ్జెట్ సమావేశాలలోపు బీసీ బిల్లుకు ఆమోదం రాకపోతే సంక్రాంతి తర్వాత ఢిల్లీకి వెళ్లి ఉద్యమం చేపడతామని కవిత హెచ్చరించారు.తెలంగాణలో ఇప్పటికీ కుల వివక్ష కొనసాగుతోందని కవిత అన్నారు. తాను అగ్రవర్ణ కుటుంబంలో పుట్టినా, అణగారిన వర్గాల కోసం చివరి వరకూ పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. అగ్రవర్ణాలకు చెందిన వారంతా కూడా బుద్ధుడి ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకుని తెలంగాణలో సామాజిక న్యాయం కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని, అలాగే ఆయనకు పద్మభూషణ్ పురస్కారం ప్రకటించేలా కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాయాలని కవిత డిమాండ్ చేశారు.

### ఉద్యమంలో పాల్గొనని వ్యక్తి

# తెలంగాణ సీఎంగా ఉన్నారు



సిద్దిపేట, ఆగస్టు 6: సిద్దిపేట ప్రాంతంతో ప్రొఫెసర్ జయశంకర్‌కు ఎంతో అనుబంధం ఉండేదని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం హరీశ్ మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ వచ్చిందంటే కేసీఆర్ పోరాటం, జయశంకర్ సారు ఆరాటం వల్లే అని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ఏ రోజూ కూడా జై తెలంగాణ అనలేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని వ్యక్తి ఈరోజు తెలంగాణ సీఎంగా ఉన్నారని విమర్శించారు. గోదావరిలో 380 ల నీళ్లు కేసీఆర్ నాయకత్వంలో హక్కుగా సాధించామని గుర్తుచేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 3 సంవత్సరాల్లో ఒక్క ప్రాజెక్ట్‌కు కూడా అనుమతి తీసుకోలేదని మాజీ మంత్రి విమర్శించారు. చరిత్రలోనే అనుమతి ఇచ్చిన ప్రాజెక్టులను రద్దు చేయాలని, రివ్యూ చేయాలని మొదటిసారి వచ్చిందని అన్నారు. గతంలో 18 వరకు సమావేశాలు జరిగాయని.. అజెండాలో తెలంగాణ ప్రాజెక్టులను పునఃసమీక్షించాలని, ప్రాజెక్టులను రద్దు చేయాలని ఎప్పుడూ రాలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి అజెండా మార్పించాలని డిమాండ్ చస్టేజ్ 2కు సమ్మక్క సారక్క నీళ్లు అవసరమన్నారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టును నిర్మించే విషయంలో ఏపీ సర్కార్‌తో తెలంగాణ సర్కార్ లోపాయికారి ఒప్పందం చేసుకుందని హరీశ్ రావు ఆరోపించారు.

### 'అసలు భారత చట్టాలు

# పాటిస్తున్నారా లేదా?'

న్యూ ఢిల్లీ : భారత ప్రధాని నరేంద్ర మోదీ ఫేస్‌బుక్ పోస్టును తాత్కాలికంగా తొలగించిన ఘటనపై కేంద్ర ప్రభుత్వం మెటాపై విచారణను మరింత వేగవంతం చేసింది. భారత చట్టాల్ని అసలు కంపెనీ నిజంగా పాటిస్తుందా? అల్గారిథంలు ఎలా పనిచేస్తున్నాయి? భారత రాజ్యాంగం, చట్టాలకు అనుగుణంగా సరైన భద్రతా వ్యవస్థలు ఉన్నాయా? అనే అంశంపై మెటా గ్లోబల్ అధికారుల్ని కేంద్రం మరోసారి ప్రశ్నించింది. ఈ అంశంపై కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ గురువారం రోజు మెటా గ్లోబల్ అధికారులతో సమావేశమయ్యారు. అనంతరం మెటా సాంకేతిక బృందంతో కూడా చర్చలు కొనసాగనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. మెటా అల్గారిథంలు, కంటెంట్ నియంత్రణ వ్యవస్థలో భద్రతా చర్యలపై అధికారులు వివరణ కోరారు. ఇదిలా ఉండగా మెటా క్షమాపణల్ని బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే స్వాగతించారు. ఇది భారత చట్టాలు, రాజ్యాంగం, పార్లమెంట్ విజయం అని ఆయన అన్నారు.అంతకుముందు బుధవారం రోజు జరిగిన సమావేశంలో మోదీ ఫేస్‌బుక్ పోస్టును పొరపాటున తాత్కాలికంగా పరిమితం చేసినందుకు మెటా క్షమాపణలు తెలిపింది. అంతేకాకుండా చిన్నారులపై లైంగిక దాడులకు సంబంధించిన కంటెంట్, డీప్‌ఫేక్‌లు, డబ్బులు తీసుకొని కొన్ని కంటెంట్‌లకు ప్రాధాన్యం ఇవ్వడం వంటి అంశాల్లో లోపాలపై కూడా విచారం వ్యక్తం చేసినట్లు ప్రభుత్వ



వర్గాలు వెల్లడించాయి. అమెరికా నుంచి భారత్‌కు వచ్చిన మెటా గ్లోబల్ అఫైర్స్ హెడ్ జోయెల్ కాప్లాన్ లిఖితపూర్వక ప్రకటనలో మంత్రి అశ్విని వైష్ణవ్‌కు మెటా తరఫున మోదీ పోస్ట్‌కు పరిమితులు విధించడంపై క్షమాపణలు తెలిపినట్లు పేర్కొన్నారు. అయితే ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం ఆ క్షమాపణ మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ తరఫున వచ్చిందని వెల్లడించారు. రోజుల్లోగా క్షమాపణ రాకపోతే సోషల్ మీడియా సంస్థలకు లభిస్తున్న చట్టపరమైన రక్షణ, మినహాయింపుల్ని ఉపసంహరించుకునే అంశాన్ని పరిశీలిస్తామని హెచ్చరించింది.

### అరుణాచల్ బార్డర్‌లో భారత్,

## చైనా ఆర్మీ మధ్య ఘర్షణ

**- మరోసారి వార్తల్లో నిలిచిన భారత్, చైనా మధ్య సంబంధాలు**

అరుణాచల్: భారత్- చైనా దేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాల కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ తరుణంలో అరుణాచల్‌ప్రదేశ్‌లోని ఇండో- చైనా సరిహద్దులో ఉన్న అప్పర్ సుబన్‌సిరి జిల్లాలోని టాక్సింగ్ సర్కిల్ వద్ద భారత సైన్యం, చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పీఎల్ఏ) మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నట్లు తెలుస్తోంది. ఇండియన్ ఆర్మీ, డ్రాగన్ సైన్యం మధ్య ముఖాముఖి ఘర్షణ, ఉద్రిక్తతలకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్న ఈ దృశ్యాలు 2026 జులై 26 నాటివని సమాచారం.టాక్సింగ్, మాజా, గలేము, పోత్రాంగ్ సరస్సు, అసఫిలా సమీపంలోని ఇతర ప్రాంతాల్లో చైనా నిర్మాణ కార్యకలాపాలు చేపడుతోందని 'నాహ్ వెల్ఫేర్ సొసైటీ' ఈ ఏడాది జూన్‌లో చేసిన ఆరోపణల నేపథ్యంలో ఈ వైరల్ క్లిప్‌లు మళ్లీ తెరపైకి వచ్చాయి.

### వైఎస్సార్సీపీ హయాంలో

# నామమాత్రంగా 'దిశ'



అమరావతి, ఆగస్టు 6:ఈనెల చివర్లోనే వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభి స్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. మంత్రివర్గ సమావేశం ముగిసిన తర్వాత సహచర మంత్రులతో ముఖ్యమంత్రి పలు కీలక అంశాలపై చర్చించారు. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటిని సమర్ధంగా విని యోగించుకుంటూ తాగునీటి ఎద్దడిని అధిగ మించాలని, ఆ తర్వాత ప్రాధాన్యతగా పశుగ్రాసం కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సీఎం దిశానిర్దేశం చేశారు.ఈనెల 17, 18, 19, 20 తేదీల్లో 4 రోజుల పాటు శాసనసభ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు సీఎం తెలిపారు. గత పాలకులు దిశ చట్టం పేరుతో ప్రజల్ని మోసగించి, కేవలం ఉత్తుత్తి పోలీస్ స్టేషన్లు, వాహనాలతో హంగామా చేశారని మహిళల భద్రతకు తీసుకున్న చర్యలు శూన్యమని మండి పడ్డారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే మహిళల భద్రత కోసం సమగ్రంగా చట్టసవరణ చేసి, మరింత పటిష్టంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు.ఆస్తుల వేలంతో అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం : అగ్రిగోల్డ్ బాధితులకు సత్వరమే న్యాయం జరిగేలా చర్యలు వేగవంతం చేయాలని అధికారుల్ని చంద్రబాబు ఆదేశించారు.

నేటి సుదీక్ష
SUDIKSHA TELUGU DAILY తెలుగు దినపత్రిక
శుక్రవారం, ఆగస్టు 07, 2026



# ఎంజీఎం ఆసుపత్రిలో నాసిరకం ఆహారం, వైద్య సేవల్లో నిర్లక్ష్యం: సీపీఎం సర్వే

**- ఫుడ్ కాంట్రాక్టర్‌ను తొలగించాలి.. డయాలసిస్ రోగులపై అదనపు భారం తొలగించాలి: సీపీఎం డిమాండ్**

**వరంగల్, ఆగస్టు 6 (సుదీక్ష న్యూస్):** వరంగల్ ఎంజీఎం ప్రభుత్వ ఆసుపత్రిలో నాసిరకం ఆహారం, డయాలసిస్ రోగులపై పడు తున్న అదనపు ఆర్థిక భారం, వైద్య సేవల్లో నిర్లక్ష్యం తదితర సమ స్యలపై సీపీఎం వరంగల్ జిల్లా కమిటీ గురువారం క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించింది. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు, వారి సహాయకులతో మాట్లాడి సమస్యలను తెలుసుకుంది. సర్వే సందర్భంగా పలువురు రోగులు ఆసుపత్రిలో అందిస్తున్న ఆహా రం నాసిరకంగా ఉందని, అన్నం సరిగా ఉడకకపోవడం, ఆహా రం జీర్ణం కాక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ విషయమై ఫుడ్ కాంట్రాక్టర్ సత్యనారాయణను సీపీఎం నా యకులు ప్రశ్నించగా, ఆయన బాధ్యతారాహిత్యంగా స్పంది ంచినట్లు ఆరోపించారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న ఫుడ్ కాంట్రాక్టర్‌పై వెంటనే చర్యలు తీసుకుని విధుల నుంచి తొలగించాలని సీపీఎం డిమాండ్ చేసింది. డయాలసిస్ రోగులు కూడా తమ సమస్యలను నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం పూర్చెకలపల్లి గ్రామానికి చెందిన లక్ష్మణ్ మాట్లాడుతూ, డయాలసిస్‌కు అవసరమైన కిట్లు, మందులు ఆసుపత్రిలో అందించకుండా బయట కొనుగోలు చేయాలని చెబుతున్నారని, దీంతో ప్రతి వారం సుమారు రూ.1,500 వరకు అదనపు ఖర్చు అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా కొత్తగూడెంకు చెందిన మంగయ్య కూడా ఇదే సమస్యను వివరించారు. హనుమకొండకు చెందిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, లంగ్స్ ఇన్‌ఫెక్షన్‌తో ఆసుపత్రిలో చేరి 24 గంటలు గడిచినా ఒక్క వైద్యుడు కూడా తనను పరిశీలించలేదని, అత్యవసర పరిస్థితుల్లోనూ వైద్య సేవలు అందడం లేదని వాపోయారు. రోగులకు అవసరమైన అన్ని మందులు ఆసుపత్రిలో అందించడం లేదని, కొన్ని మందులు మాత్రమే ఇచ్చి మిగిలిన వాటిని బయట కొనుగోలు చేయాలని సూచిస్తున్నారని రోగులు తెలిపారు. అలాగే అనేక శస్త్రచికిత్సలు




సకాలంలో జరగడం లేదని పేర్కొన్నారు. అన్ని మందులను ఆసుపత్రిలోనే ఉచితంగా అందించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న శస్త్రచికిత్సలను వెంటనే నిర్వహించాలని సీపీఎం కోరింది. ఈ సందర్భంగా సీపీఎం వరంగల్ జిల్లా నాయకుడు సింగారపు బాబు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎంజీఎం ఆసుపత్రిని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. ఉత్తర తెలంగాణ ప్రజలకు ప్రధాన వైద్య కేంద్రంగా ఉన్న ఎంజీఎం ఆసుపత్రికి ప్రత్యేక నిధులు కేటాయించి అన్ని విభాగాలను బలోపేతం చేయాలని కోరారు. జిల్లా మంత్రి కొండా సురేఖ, ప్రజాప్రతినిధులు, జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని పూర్తి స్థాయిలో ప్రారంభించాలని, ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నింటినీ భర్తీ చేయాలని, డయాలసిస్ రోగులకు అవసరమైన కిట్లు, మందులను ఉచితంగా అందుబాటులో ఉంచాలని, నాసిరకం ఆహారం అందిస్తున్న ఫుడ్ కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఎం డిమాండ్ చేసింది. సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ప్రజలను కలుపుకుని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించింది. ఈ సర్వేలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు అరుణ్ కుమార్, ఎం.డి. మహబూబ్ బాషా, ఎన్. చంద్రమౌళి, సింగారం చుక్కయ్య, రాజమణి, అనిల్, శివ తదితరులు పాల్గొన్నారు.

# సీకేఎం ఆసుపత్రిలో ఏఐటీయూసీ ధర్నా

**- థర్డ్ పార్టీ ఉద్యోగులకు రూ.26 వేల కనీస వేతనం చెల్లించాలి: గన్నారపు రమేష్**

**వరంగల్, ఆగస్టు 6 (సుదీక్ష న్యూస్):** వరంగల్ సీకేఎం ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న థర్డ్ పార్టీ కాంట్రాక్ట్ ఉద్యోగులకు నెలకు కనీసం రూ.26 వేల వేతనం చెల్లించాలని ఏఐటీయూసీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ డిమాండ్ చేశారు. మెడికల్ కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో గురువారం సీకేఎం ఆసుపత్రి ప్రాంగణంలో ధర్నా నిర్వహించారు. ఆసుపత్రి యూనియన్ అధ్యక్షుడు కలకోట్ల రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గన్నారపు రమేష్ మాట్లాడుతూ, శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ సిబ్బంది గత రెండు దశాబ్దాలుగా తక్కువ వేతనాలతో పేద ప్రజలకు సేవలు అందిస్తున్నప్పటికీ తీవ్ర శ్రమదోపిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లించడంతో పాటు కార్మికులకు చట్టప్రకారం పండుగ సెలవులు, జాతీయ సెలవులు, ఆర్జిత సెలవులు అమలు చేయాలని కోరారు. డీఎంఈ (ఐవీజు) సర్క్యులర్ ప్రకారం చెల్లించాల్సిన వేతనాలను కూడా కొన్ని కాంట్రాక్టర్లు అమలు చేయకుండా తక్కువ మొత్తమే ఇస్తున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదని, జిల్లా అధికారులు వెంటనే జోక్యం చేసుకుని డీఎంఈ నిబంధనల ప్రకారం వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉద్యోగులకు ఈఎస్ఐ, పీఎఫ్ వంటి చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని, ఆసుపత్రుల్లో శుభ్రత, రోగులకు సేవలు, భద్రత




కోసం పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా మార్చాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసి, గతంలో అమలులో ఉన్న 44 కార్మిక చట్టాలను యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందిక చెన్నకేశులు, జిల్లా ఉపాధ్యక్షురాలు దడిగెల సంధ్యారాణి, సీకేఎం హాస్పిటల్ ప్రధాన కార్యదర్శి నాగవల్లి శంకర్‌తో పాటు సక్కుబాయి, శోభ, సులోచన, సీహెచ్ స్వరూప, లావణ్య, కళ్యాణి, మహేష్, పద్మ, కవిత, త్రివేణి, సుజాత, గిరి, రవీందర్, రాజు, శ్రీశైలం, యశోద, రమాదేవి, వీ. లక్ష్మి, పృథ్వి, వాహిద్, వినయ్ బాబు, సుధాకర్, జ్యోతి, హాలియా వంశీబాబు, లక్ష్మి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్‌కు బీజేపీ నేతల ఘన నివాళులు

**వరంగల్, ఆగస్టు 6 (సుదీక్ష న్యూస్):**
ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి సందర్భంగా వరంగల్ తూర్పు 28వ డివిజన్‌లోని విశ్వకర్మ వీధిలో గురువారం ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. బీజేపీ జిల్లా సీనియర్ నాయకులు గందె నవీన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విశ్వకర్మ వీధి జంక్షన్‌లో ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి గంటా రవికుమార్ పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఆచార్య జయశంకర్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి సిద్ధాంతకర్తగా, ఆలోచనాపరుడిగా, "తెలంగాణ పితామహుడు"గా చిరస్మరణీయులయ్యారని అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవం, ప్రత్యేక రాష్ట్ర అవసరంపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు ఆయన జీవితాంతం చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు గడల కుమార్, కనుకుంట్ల రంజిత్, బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కూచన క్రాంతి కుమార్, గ్రేటర్ వరంగల్ పట్టణ స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి కట్ట రాజేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కందుకూరి చంద్రసేన, సంఘ సభ్యులు వంగళ బ్రహ్మానందం, కందుకూరి శ్రీధర్, రాజు, సామాజికవేత్త బండ్ల సురేందర్, శివనగర్ బీజేపీ మండల అధ్యక్షుడు ఎండి రఫీ,



నాయకులు అకేన సాగర్, వంగళ శ్రీనివాస్, చింతం మహేందర్, కూచన మహోన్నత్, హరిశంకర్ పాల్గొన్నారు.

# ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, రీఫిల్ సబ్సిడీపై కేంద్రాన్ని ప్రశ్నించిన ఎంపీ డా. కడియం కావ్య



**న్యూఢిల్లీ, ఆగస్టు 6 (సుదీక్ష న్యూస్):** వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని పేద కుటుంబాలకు అందుతున్న ప్రధానమంత్రి ఉజ్వల యోజన (PMUY) గ్యాస్ కనెక్షన్లు, రీఫిల్ సబ్సిడీ, గ్యాస్ వినియోగ పరిస్థితులపై వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గత మూడేళ్లలో వరంగల్ పార్లమెంట్ పరిధిలో ఎన్ని ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు మంజూరయ్యాయి? పేద కుటుంబాలు గ్యాస్ సిలిండర్లను క్రమం తప్పకుండా వినియోగించేలా రీఫిల్ ధరలను అందుబాటులో ఉంచేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి? అనే అంశాలపై ఎంపీ డా. కడియం కావ్య వివరణ కోరారు. ఈ ప్రశ్నకు కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ సహాయ మంత్రి సురేష్ గోపీ లిఖితపూర్వక సమాధానం ఇస్తూ, 2026 జూలై 1 నాటికి వరంగల్ పార్లమెంట్ పరిధిలో 1.22 లక్షల ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు ఉన్నట్లు వెల్లడించారు. అలాగే గత మూడేళ్లలో 2023--24లో 2,928, 2024--25లో 84, 2025--26లో 2,835 ఉజ్వల కనెక్షన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. జిల్లాల వారీగా జనగామలో 1,825, హనుమకొండలో 1,359, వరంగల్‌లో 760, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 1,903 కనెక్షన్లు విడుదలైనట్లు కేంద్ర ప్రభుత్వం వివరించింది. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ, పేద మ హిళల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఉజ్వల పథకం కీలకమైనదేనని, అయితే కే వలం కనెక్షన్ ఇవ్వడమే సరిపోదని అన్నారు. ప్రతి పేద కుటుంబం ఆర్థిక భారం లేకుండా గ్యాస్ సి లిండర్‌ను క్రమం తప్పకుండా రీఫిల్ చేసుకునేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్ర భు త్వంపై ఉందని పేర్కొన్నారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలో అర్హులైన ప్రతి కుటుంబానికి ఉ జ్వల గ్యాస్ కనెక్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతం అమలులో ఉన్న రీఫిల్ సబ్సిడీని కొన సాగి ంచడంతో పాటు అవసరమైతే మరింత పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు ఎంపీ తెలిపారు.

# రాష్ట్ర స్థాయి జావెలిన్ త్రో పోటీలకు గోల్డెన్‌ఓక్ స్కూల్ విద్యార్థుల ఎంపిక

**వరంగల్, ఆగస్టు 6 (సుదీక్ష న్యూస్) :** శివనగర్‌లోని గోల్డెన్‌ఓక్ స్కూల్ విద్యార్థులు క్రీడా రంగంలో మరోసారి తమ ప్రతిభను చాటుతూ రాష్ట్ర స్థాయి జావెలిన్ త్రో పోటీలకు ఎంపిక కావడం విశేషం. ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సోహెల్, సుప్రియ అండర్-16 విభాగంలో, అభినవ్ సాయి, కృషువల్ అండర్-14 విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ శ్రీ గంట రవి కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు క్రీడా రంగంలో సాధిస్తున్న విజయాలు పాఠశాలకు గర్వకారణమని, రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా వారు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ సి. రణధీర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సృజన, వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రణయ్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో విజయం సాధించి పాఠశాల ఖ్యాతిని మరింత ఇనుమడింపజేయాలని వారు ఆకాంక్షించారు.




# అమెరికాలో జరిగిన ATA 19వ మహాసభల్లో పాల్గొన్న డా. దాస్యం అభినవ్ భాస్కర్




**వరంగల్/అమెరికా సుదీక్ష న్యూస్। ప్రత్యేక ప్రతినిధి:**
అమెరికాలోని మేరీల్యాండ్ రాష్ట్రం, బాల్టిమోర్ నగరంలో నిర్వహించిన అమెరికన్ తెలుగు అసోసియేషన్ ( ATA) 19వ మహాసభల్లో +ఔవీజ 60వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్, బీజేపీ ఎన్.ఆర్.ఐ సెల్ రాష్ట్ర కో-కన్వీనర్ డా. దాస్యం అభినవ్ భాస్కర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు, బీజేపీ ఎన్.ఆర్.ఐ సెల్ రాష్ట్ర కన్వీనర్, మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డితో కలిసి ఆయన హాజరయ్యారు. మహాసభల సందర్భంగా అమెరికాలోని ప్రవాస తెలుగు ప్రజలు, వివిధ తెలుగు సంఘాల ప్రతినిధులు, ప్రముఖులతో డా. దాస్యం అభినవ్ భాస్కర్ ఆత్మీయంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధి, ప్రవాస భారతీయుల పాత్ర, తెలుగు భాషా-సంస్కృతి పరిరక్షణ వంటి అంశాలపై చర్చించారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ వేదికపై సాధిస్తున్న ప్రగతిపై హర్షం వ్యక్తం చేసిన వారు, అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ATA) తెలుగు భాష, సంస్కృతి పరిరక్షణకు అందిస్తున్న సేవలను అభినందించారు. తెలంగాణ అభివృద్ధిలో ప్రవాస భారతీయుల భాగస్వామ్యం మరింత పెరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కోశాధికారి వాసుదేవ రావు, అమెరికాలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రవాస తెలుగు ప్రజలు, తెలుగు సంఘాల ప్రతినిధులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

నేటి సుదీక్ష
SUDIKSHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

# బోనాల పండుగలో జాగ్రత్తలు తీసుకోవాలి : శామీర్ పేట్ సబ్ ఇన్ స్పెక్టర్ జి సోమిరెడ్డి

**శామీర్ పేట్ :**
బోనాల పండుగ సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శామీర్ పేట్ సబ్ ఇన్ స్పెక్టర్ జి సోమిరెడ్డి కోరారు. బోనంతో పాటుగా ఆడపడుచులు ఒంటరిగా కాకుండా గ్రూపులుగా బయలుదేరలన్నారు. ఏలాంటి ఆకతాయిలను గురించిన, అలాంటి వ్యక్తులు కనబడినను వెంటనే 100/112 కు లేదా 8712663261 అనే నెంబర్కు సమాచారం అందించాలని ఈ మేరకు ఓ ప్రకటనలో కోరారు. పండుగ సందర్భంగా ఎలాంటి డీజీలకు, పాడ్ బ్యాండ్ లకు అనుమతులు లేదనే విషయం నిర్వాహకులు గమనించాలన్నారు. వాటితో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలిగిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పండుగను మన తెలంగాణ సంస్కృతికి అనుకూలంగా జరుపుకొని భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనం సమర్పించుకొని, ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలన్నారు.

# మున్సిపాలిటీని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తాం : చైర్‌పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి



**శామీర్ పేట్ :** ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని చైర్‌పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి అన్నారు. అలియాబాద్ పురపాలక సంఘం పరిధిలోని 5వ వార్డు లో మున్సిపల్ జనరల్ నిధులు రూ.6.00 లక్షల వ్యయంతో చేపట్టిన నూతన భూగర్భ డ్రైనేజీ (యూజీడీ) నిర్మాణ పనులను ప్రారంభించారు. ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయల కల్పనకు కృషి చేస్తామన్నారు. మునిసిపల్ ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ మునిసిపల్ గా తీర్చి దిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ కన్‌రెడ్డి మాలతి మాధవ రెడ్డి, కౌన్సిలర్లు తల్లా స్వప్న రాంప్రసాద్, తలారి మౌనిక బాబు, క్రైరా గణేష్, మున్సిపల్ ఏఈఈ శ్రీమతి సనా షాహీన్, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయం : చైర్‌పర్సన్ శ్రీమతి కంఠం శిరీష కృష్ణా రెడ్డి


**- అలియాబాద్ మున్సిపాలిటీలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు**



**శామీర్ పేట్ :**
ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయమని చైర్‌పర్సన్ శ్రీమతి కంఠం శిరీష కృష్ణా రెడ్డి అన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త, విద్యావేత్త ప్రొఫెసర్ కె. జయశంకర్ జయంతి సందర్భంగా అలియాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం అయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ జీవితాంతం చేసిన ఉద్యమం, ఆయన ఆలోచనలు, త్యాగం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. తెలంగాణ అభివృద్ధి, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి ఎ. వెంకటేశం, మున్సిపాలిటీ కార్యాలయ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 6 (న్యూస్):**
కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ గురువారం అపురూప కాలనీలోని శ్రీ సాయి బాబా ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయిబాబా వారి దర్శనం చేసుకుని రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సాయిబాబా ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి కుటుంబం సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కూన శ్రీశైలం గౌడ్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. తదుపరి బొబ్బ ప్రసాద్ నివాసంలో ఏర్పాటు చేసిన తేనేటి విందు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, స్థానిక ప్రజలు, నాయకులతో ఆత్మీయంగా ముచ్చటించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుబ్బల వెంకటరమణ, బొబ్బ ప్రసాద్, నాగ శిరోమణి, గోపాల్ రెడ్డి, కుంచె కృష్ణమూర్తి, మల్లేష్ గౌడ్, కొండలరావు, అంజిరెడ్డి, వినయ్ రెడ్డి, పాటిల్, వాణి, నాగలక్ష్మి, వనిత, రంగనాథ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై బీజేపీ, బీజేవైఎం నిరసన

**- విద్యార్థుల భవిష్యత్తుతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతోంది: రావు పద్మ రెడ్డి**

**హనుమకొండ, ఆగస్టు 6 (సుదీక్ష న్యూస్):**
రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకపోవడంతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అనిశ్చితిలో పడిందని బీజేపీ రాష్ట్ర నాయకురాలు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంటెస్టెడ్ అభ్యర్థి శ్రీమతి రావు పద్మ రెడ్డి ఆరోపించారు. భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) హనుమకొండ జిల్లా అధ్యక్షుడు తీగల భరత్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఫీజు బకాయి -- బీజేపీ లడాయి" నిరసన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా పరిధిలోని పలు ఇంజినీరింగ్, డిగ్రీ కళాశాలల్లో బీజేవైఎం ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టారు. రావు పద్మ రెడ్డి మాట్లాడుతూ, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, దీంతో ఉద్యోగ ఇంటర్వ్యూలకు హాజరుకాలేక అనేక మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందకపోవడం, డిగ్రీ, ఇంజినీరింగ్ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అందకపోవడంతో ఉన్నత విద్య ప్రశ్నార్థకంగా మారిందని పేర్కొన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం మాట తప్పిందని, తమ హక్కుల కోసం ప్రశ్నించిన విద్యార్థులు, నిరుద్యోగులను ప్రభుత్వం క్రిమినల్స్‌గా చిత్రీకరిస్తోందని ఆమె ఆరోపించారు. తెలంగాణ విద్యార్థులు, నిరుద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం బీజేపీ, బీజేవైఎం ఎల్లప్పుడూ పోరాడుతాయని స్పష్టం చేశారు. ప్రతి అర్హ విద్యార్థికి ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల చేసే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి కొనసాగిస్తామని, విద్యార్థుల భవిష్యత్తు కోసం రాజీలేని పోరాటం చేస్తామని రావు పద్మ రెడ్డి హెచ్చరించారు. ఈ ఉద్యమంలో విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్రీరాం రెడ్డి, బండి భాస్కర్, రాము గౌడ్, బీజేవైఎం జిల్లా నాయకులు, విద్యాసంస్థల ప్రతినిధులు, విద్యార్థి నాయకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



# దేశంలో మార్పు కోసం సీపీఐ పోరాటం.. హనుమకొండ జిల్లాలో పాదయాత్ర ప్రారంభం


**కాజీపేట, ఆగస్టు 6 (సుదీక్ష న్యూస్):** దేశంలో ప్రజా సమస్యల పరిష్కారం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం సీపీఐ దేశవ్యాప్తంగా పోరాటాన్ని ప్రారంభించిందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. సీపీఐ జాతీయ సమితి పిలుపు మేరకు గురువారం హనుమకొండ జిల్లాలో నిర్వహించిన పాదయాత్రను ఆయన కాజీపేటలోని వాటర్ ట్యాంక్ వద్ద ప్రారంభించారు. ఈ పాదయాత్ర కాజీపేట మార్కెట్, మడికొండ, ధర్మసాగర్ మండలం రాంపూర్, పెద్ద పెండ్యాల, ధర్మసాగర్, సాయిపేట, ముప్పారం, పీచర, వేలేరు గ్రామాల మీదుగా కొనసాగింది. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని ఆరోపించారు. రైతు ఉద్యమాలు, విద్యార్థి-యువజన ఆందోళనలు దేశ ప్రజలు మార్పు కోరుకుంటున్నారనే విషయానికి నిదర్శనమని పేర్కొన్నారు. సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీయడం, ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేయడం, రైతులకు స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం చట్టబద్ధమైన కనీస మద్దతు ధర కల్పించడంలో విఫలమవడం వంటి అంశాలను ఆయన ప్రస్తావించారు. అలాగే తెలంగాణ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని హామీల అమలులో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని, బయ్యారం ఉక్కు కర్మాగారం, ములుగు గిరిజన విశ్వవిద్యాలయం వంటి ప్రాజెక్టులు ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయని విమర్శించారు. సింగరేణి సహా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, కేంద్ర దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రత్యర్థులపై వినియోగించడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థలను బలహీనపరుస్తున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో సీపీఐ చేపట్టిన దేశవ్యాప్త పోరు యాత్రకు ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మంద సదాలక్ష్మి, సిరబోయిన కరుణాకర్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు, ప్రజానాట్య మండలి ప్రతినిధులు, డీహెచ్‌పీఎస్ నాయకులు పాల్గొన్నారు.



# ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలను భావితరాలకు చాటాలి...!

**- ఘనంగా ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి వేడుకలు...!!**
**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా...!!!**





**జనగామ, ఆగస్టు 6**
ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలను భావితరాలకు చాటాలని... జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. గురువారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో... జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన గావించి, పూలమాలలు సమర్పించి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త, మేధావి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. జయశంకర్ ఆశయాలు, భావజాలం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. అదే విధంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోం, జనగామ మున్సి పల్ ఛైర్పర్సన్ కడకంచి బాలమణి, కుల సంఘాల ప్రతినిధులు, సభ్యులు, అధికారులు అందరూ హాజరై, జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ అధికారి ఎన్.ఎల్. నరసింహ రావు, వైటిడిఎ సభ్యులు లక్ష్మి నారాయణ నాయక్, సీనియర్ పాత్రికేయులు కన్నా పరశురాములు, జిల్లా విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రామేశ్వర చారి, ఆరే కుల క్షత్రియ సంఘం జిల్లా అధ్యక్షులు లింగాజి, జిల్లా బిసి సంక్షేమ సంఘం కార్యదర్శి హరీష్, బిసి సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షులు గంగ భవాని , ఇతర కుల సంఘాల నాయకులు, జిల్లా అధికారులు, ఐడిఓసి సిబ్బంది, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సిబ్బంది, పాల్గొన్నారు.

# చకచకా రాకా మూవీ షూటింగ్

## మెటర్నిటీ బ్రేక్‌లో దీపికా పడుకొణె


బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పడుకొణె ప్రస్తుతం మాతృత్వాన్ని ఆస్వాదిస్తూ కుటుంబంతో సమయం గడుపుతున్నారు. అయితే ఆమె మెటర్నిటీ బ్రేక్ కారణంగా అత్యంత ప్రతిష్ఠాత్మక చిత్రం 'రాకా' షూటింగ్‌కు ఆటంకం ఏర్పడుతుందనే ప్రచారం జరుగుతున్న వేళ, చిత్రబృందం అందుకు పూర్తి భిన్నంగా ముందుకు సాగుతున్నట్లు సమాచారం. సినీ వర్గాల సమాచారం ప్రకారం, దీపికా మెటర్నిటీ బ్రేక్‌ను ముందుగానే దృష్టిలో పెట్టుకుని చిత్రబృందం షూటింగ్ షెడ్యూల్‌ను ఎంతో కచ్చితంగా ఎ÷-లాన్ చేసింది. ఆమె అందుబాటులో ఉన్న సమయంలోనే ఎక్కువ భాగం సన్నివేశాలను పూర్తి చేయడంతో ప్రస్తుతం షూటింగ్ ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగుతోంది. దీపికా విరామంలో ఉన్న రోజుల్లో ఇతర ప్రధాన నటీనటులతో చిత్రీకరణ నిర్వహిస్తూ ఒక్క రోజు కూడా వృథా కాకుండా మేకర్స్ జాగ్రత్తలు తీసుకున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం దీపికా పడుకొణెకు సంబంధించిన షూటింగ్ దాదాపు పూర్తయినట్లు సమాచారం. చిన్న సన్నివేశాలు మాత్రమే ఉండగా, వాటిని తర్వాతి దశలో చిత్రీకరించే అవకాశం ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో ఆమె వ్యక్తిగత జీవితానికి, సినిమా నిర్మాణానికి మధ్య ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మేకర్స్ పక్కా ప్లానింగ్ చేసినట్లు తెలుస్తోంది. 'రాకా' సినిమాలో దీపికా పడుకొణె పాత్ర కథకు అత్యంత కీలకమని సమాచారం. ఆమె పాత్ర చుట్టూనే కథలో ప్రధాన మలుపులు తిరుగుతాయని టాక్ వినిపిస్తోంది. అందుకే షూటింగ్ ప్రారంభ దశలోనే ఆమె సన్నివేశాలకు ప్రాధాన్యం ఇచ్చి పూర్తి చేసినట్లు తెలుస్తోంది.భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'రాకా' ఒకటిగా నిలిచింది. భారీ తారాగణం, హై టెక్నికల్ స్టాండర్డ్స్, భారీ బ్జడెట్‌తో రూపొందుతున్న ఈ సినిమాపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. షూటింగ్ అనుకున్న షెడ్యూల్ ప్రకారమే కొనసాగుతుండటంతో, సినిమా విడుదల కూడా నిర్ణయించిన సమయానికే జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

-------------




# నవంబర్ 6న రామాయణ విడుదల

## అధికారికంగా ప్రకటించిన చిత్ర బృందం




నితీశ్ తివారీ దర్శకత్వంలో భారీ స్థాయిలో తెరకెక్కుతోన్న చిత్రం 'రామాయణ'ను ప్రకటించినప్పుడే రెండు భాగాల విడుదల ఎప్పుడనేది చిత్రబృందం వెల్లడించింది. ఈ ఏడాది దీపావళి కానుకగా.. మొదటి భాగాన్ని, వచ్చే ఏడాది దీపావళికి రెండో పార్ట్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు మేకర్స్ తెలిపారు. తాజాగా మొదటి భాగం అధికారిక విడుదల తేదీని చిత్ర నిర్మాణ సంస్థ ప్రకటించింది. నవంబర్ 6న రామాయణను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు తెలుపుతూ పోస్ట్ పెట్టింది అదే రోజున రణ్‌బీర్ కుమార్తె రాహా పుట్టినరోజు కావడంతో ఈ తేదీ ఆయనకు మరింత ప్రత్యేకం కానుంది. ఇక ఈసినిమాలో మండోదరి పాత్రలో కాజల్ కనిపించనున్నారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో ఈ చిత్రం గురించి మాట్లాడారు. ఇది ఎంతో గొప్పగా రూపొందుతోందని.. ప్రపంచదేశాలకు మన సంస్కృతిని తెలియజేయడానికి రామాయణ సరైన కథ అని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందే కథలను సృష్టించగల సామర్థ్యం భారతీయ సినిమాకు ఉందని చెప్పారు. రూ.4000కోట్లతో ఈ సినిమా రూపొందుతోంది. ఇందులో రాముడిగా రణ్‌బీర్ నటించగా.. సీతగా సాయిపల్లవి, రావణుడి పాత్రలో యశ్ కనిపించనున్నారు. ఇటీవల ట్రైలర్‌ను విడుదల చేయగా అది విజువల్ వండర్‌గా యూట్యూబ్ ట్రెండిగ్‌లో నిలిచింది.

## 'వారణాసి'కి తప్పని లీకుల బెడద..

# భారీ యాక్షన్ క్లిప్ లీక్!



సూపర్ స్టార్ మహేశ్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'వారణాసి'. ఈ సినిమాకు సంబంధించిన ఓ భారీ యాక్షన్ సన్నివేశం తాలూకు వీడియో క్లిప్ ఒకటి సోషల్ మీడియాలో లీకైంది. ఆగస్టు 8న మహేశ్ బాబు పుట్టినరోజుకు కొద్దిరోజుల ముందే ఈ వీడియో బయటకు రావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వారణాసి ఘాట్స్‌లో చిత్రీకరించిన ఈ సన్నివేశంలో మహేశ్ బాబు రక్తసిక్తమైన రూపంలో కనిపిస్తున్నారు. ఈ వీడియో ఫుటేజ్ చూసి అభిమానులు ఒకవైపు ఉత్సాహంతో ఊగిపోతూనే, మరోవైపు భద్రతా వైఫల్యంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అయితే, ఈ వీడియో క్లిప్ అసలైనదేనా? కాదా? అనే విషయంపై చిత్రబృందం ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఈ ప్రాజెక్టుకు లీకుల బెడద ఇదే మొదటిసారి కాదు. గతంలో సినిమా సెట్స్‌కు సంబంధించిన ఫొటోలు, కీలకపాత్రధారి పృథ్వీరాజ్ సుకుమారన్ ఫస్ట్ లుక్, చివరికి అనౌన్స్‌మెంట్ మెటీరియల్‌కు సంబంధించిన భాగాలు కూడా అధికారిక ప్రకటనకు ముందే ఆన్‌లైన్‌లో ప్రత్యక్షమయ్యాయి. తాజా లీక్‌తో ఈ సమస్య మరోసారి తెరపైకి వచ్చింది. సెట్‌లో మరింత కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని అభిమానులు కోరుతున్నారు.రాజమౌళితో మహేశ్ బాబు చేస్తున్న ఈ తొలి చిత్రం ఒక గ్లోబ్-స్పానింగ్ అడ్వెంచర్‌గా ఉండబోతోంది. ఇందులో ప్రియాంకా చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. పవిత్ర నగరం కాశీలో ప్రారంభమయ్యే ఈ కథ, టైమ్ ట్రావెల్ నేపథ్యంతో అంటార్కిటికా, ఆఫ్రికా, ప్రాచీన రోమ్ వంటి ప్రాంతాలకు సాగుతుందని రాజమౌళి గతంలోనే వెల్లడించారు.ఇప్పటికే సినిమా షూటింగ్ 80 శాతం పూర్తయినట్లు సమాచారం. ప్రధాన యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ కూడా ముగిసింది. కీలక భాగాలను ఐమ్యాక్స్ కెమెరాలతో చిత్రీకరిస్తున్నారు. షెడ్యూల్ ప్రకారం చిత్రీకరణ, పోస్ట్-ప్రొడక్షన్ పనులను ఏకకాలంలో జరుపుతూ, 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

# గత సినిమాలతో గుణపాఠం నేర్చుకున్నా

## ప్రేక్షకులు ఆదరించే కథలకు ప్రాధాన్యం ఇస్తా: వరుణ్ తేజ్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ నటించిన తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు' విడుదలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఆయన వరుస ప్రమోషన్ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన గత సినిమాల పరాజయాలపై వరుణ్ తేజ్ ఎంతో నిజాయితీగా స్పందించారు. 'మట్కా', 'ఆపరేషన్ వాలెంటైన్', 'గాండీవధారి అర్జున' వంటి చిత్రాలు ఎందుకు ఆశించిన ఫలితాన్ని అందుకోలేక పోయాయో తనదైన విశ్లేషణ చేశారు. భారీ అంచనాల మధ్య విడుదలైన 'మట్కా' సినిమాపై మొదటి నుంచే ప్రేక్షకుల్లో పెద్దగా ఆసక్తి కనిపించలేదని వరుణ్ తెలిపారు. ట్రైలర్ విడుదలైన తర్వాత వచ్చిన స్పందన చూసి, తన నుంచి ప్రేక్షకులు అలాంటి సీరియస్ కథలను ఆశించడం లేదనే విషయం అర్థమైందన్నారు. సినిమాలోని కంటెంట్ ప్రేక్షకులను థియేటర్లకు రప్పించే స్థాయిలో లేకపోవడం కూడా పరాజయానికి ప్రధాన కారణమని ఆయన అంగీకరించారు. రొటీన్‌కు భిన్నంగా కొత్త తరహా సినిమాలు చేయాలనే ఉద్దేశంతో 'మట్కా', 'గాండీవధారి అర్జున', 'ఆపరేషన్ వాలెంటైన్' వంటి చిత్రాలు చేశానని వరుణ్ చెప్పారు. అయితే ఆ సినిమాలు కేవలం ఒక వర్గం ప్రేక్షకులకు మాత్రమే నచ్చాయని, అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయాయని వెల్లడించారు. ఒక సినిమా చిన్న పిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు అందరూ కలిసి చూసి ఎంజాయ్ చేయగలిగేలా ఉండాలి. ప్రేక్షకులు థియేటర్‌కు వస్తే ముందుగా వినోదాన్నే ఆశిస్తారు. ఆ బేసిక్ పాయింట్‌ను నేను మిస్ అయ్యాను అని వరుణ్ తేజ్ అన్నారు.

గత వైఫల్యాలు తనకు విలువైన పాఠాలు నేర్పాయని, ఇకపై వినోదానికి పెద్దపీట వేసే కథలను ఎంచుకుంటానని చెప్పారు. తన కొత్త చిత్రం 'కొరియన్ కనకరాజు' పూర్తి స్థాయి ఎంటర్‌టైనర్‌గా ఉంటుందని వరుణ్ తేజ్ ధీమా వ్యక్తం చేశారు.





# కింగ్ జాకీ క్వీన్.. మూవీపై ఆసక్తికర అంశం

## అనుష్క కోసం 12 ఏళ్ల క్రితం రాసిన కథగా ప్రచారం

ఈ శుక్రవారం విడుదల కానున్న తెలుగు చిత్రాల్లో 'కింగ్ జాకీ క్వీన్ ' ఒకటి. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, ప్రచార చిత్రాలతో ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించిన ఈ పీరియాడిక్ క్రైమ్ డ్రామాపై సినీ వర్గాల్లో మంచి అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రానికి మరో ప్రత్యేకత ఏమిటంటే.. ప్రముఖ దర్శకుడు కిరణ్ కుమార్ చివరిసారిగా దర్శకత్వం వహించిన సినిమా ఇదే కావడం. దీక్షిత్ శెట్టి, శశి ఓదెల, యుక్తి తరేజా ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రాన్ని ఎస్‌ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై నిర్మాత సుధాకర్ చెరుకూరి నిర్మించారు. ఈ నేపథ్యంలో తాజాగా జరిగిన ప్రమోషనల్ కార్యక్రమంలో దర్శకుడు సందీప్ రెడ్డి వంగా వెల్లడించిన ఆసక్తికర విషయం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ..

దర్శకుడు కిరణ్ కుమార్ ఈ కథను దాదాపు 12 ఏళ్ల క్రితమే సిద్ధం చేశారని వెల్లడించారు. అప్పట్లో ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో తెరకెక్కించాలని భావించిన కిరణ్ కుమార్, కథానాయిక పాత్ర కోసం స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టిని దృష్టిలో పెట్టుకుని స్క్రిప్ట్ రూపొందించారట. అయితే వివిధ కారణాలతో ఆ ప్రాజెక్ట్ అప్పట్లో సెట్స్‌పైకి వెళ్లలేదు. దీంతో సినిమా నిలిచిపోయినా, దర్శకుడు మాత్రం కథను వదిలిపెట్టకుండా కాలానికి అనుగుణంగా మార్పులు చేస్తూ మరింత బలోపేతం చేశారని తెలిపారు. మొదట అనుష్క కోసం రాసిన పాత్ర, కాలక్రమేణా మార్పులు చెంది ఇప్పుడు నటి యుక్తి తరేజా పోషిస్తున్న పాత్రగా రూపుదిద్దుకుందని సమాచారం. దీంతో ఎన్నో ఏళ్లుగా దర్శకుడు మనసులో ఉన్న కథ చివరకు 'కింగ్ జాకీ క్వీన్' రూపంలో ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సినిమాతో మరో ఆసక్తికర అంశం కూడా ఉంది. ప్రముఖ దర్శకుడు శ్రీకాంత్ ఓదెల సోదరుడు శశి ఓదెల ఈ చిత్రంతో హీరోగా సినీ రంగంలోకి అడుగుపెడుతున్నారు. తొలి చిత్రంతోనే పీరియాడిక్ క్రైమ్ డ్రామా వంటి విభిన్న కథను ఎంచుకోవడం ఆసక్తికరంగా మారింది.ఇక హీరో దీక్షిత్ శెట్టి కీలక పాత్రలో నటిస్తుండగా, యుక్తి తరేజా కథానాయికగా కనిపించనున్నారు.

# ది ప్యారడైజ్ టీజర్ రిలీజ్..

## ఊర మాస్ లుక్ లో విశ్వరూపం చూపించిన నాని!



నాచురల్ స్టార్ నాని, మాస్ డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ యాక్షన్ థ్రిల్లర్ 'ది ప్యారడైజ్'. 'దసరా' వంటి కల్ట్ బ్లాక్‌బస్టర్ తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న ఈ క్రేజీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ నుంచి తాజాగా అదిరిపోయే టీజర్ విడుదలైంది. ఇందులో నాని 'జడల్' అనే ఊర మాస్ పాత్రలో నెవర్ బిఫోర్ లుక్‌తో విశ్వరూపం చూపించారు. ప్రచార చిత్రం చూస్తుంటే బాక్సాఫీస్ వద్ద పెద్ద జాతరే జరగబోతోందని అర్థమవుతోంది... విడుదలైన టీజర్ మామూలుగా లేదు. 1980ల కాలం నాటి బ్యాక్‌డ్రాప్‌లో, సమాజంలో అణచివేతకు గురైన వర్గం తమ ఉనికి కోసం చేసే పోరాటానికి నాయకుడిగా నాని కనిపిస్తున్నారు. "ఈ దేశం ఎవరిది? ఈ జాగా ఎవరిది?" అంటూ కత్తులు పట్టుకుని నాని అరిచే అరుపులు మాస్ ఆడియన్స్‌కు ఫుల్ మీల్స్ అని చెప్పాలి. ఇక కండలు తిరిగిన దేహంతో, జడల జుట్టుతో నాని ఇంటెన్స్ అవతార్ ప్రేక్షకులకు గూస్‌బంప్స్ తెప్పిస్తోంది.టీజర్‌కి బిగ్గెస్ట్ హైలైట్ మాత్రం ఆ చివర్లో నాని చెప్పిన పవర్ ఫుల్ డైలాగ్. "ఇరుగు దృష్టి, పొరుగు దృష్టి.. నల్లి గుట్లోన్ దృష్టి, బెదురు గుట్లోన్ దృష్టి..చెడు చూపులన్నీ పోవాలి అన్నీ దూరం కావాలిథూ థూ థూ!అంటూ నాని చెప్పిన తీరు థియేటర్స్ లో పూనకాలు పుట్టించేలా వుంది. ఇక ఆ కలెక్షన్ కింగ్ మోహన్ బాబు గారి స్టైల్, డైలాగ్ చెప్తే ఎలాంటి బేస్ ఉంటుందో, సేమ్ అదే వైబ్‌తో నాని థియేటర్లలో దద్దరిల్లేలా చేశారు.